పత్రికా ప్రకటన -PRESS RELEASE

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RESERVE BANK OF INDIA

వెబ్ సైట్ : www.rbi.org.in
Website : www.rbi.org.in
ఇమెయిల్ /email : helpdoc@rbi.org.in

డిపార్ట్‌మెంట్ ఆఫ్ కమ్యూనికేషన్, సెంట్రల్ ఆఫీస్, షాహిద్ భగత్ సింగ్ మార్గ్, ఫోర్ట్, ముంబై - 400 001
Department of Communication, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai-400001 ఫోన్ /Phone: 022- 22660502

20 మార్చి 2025

## ది కరీంనగర్ పట్టణ సహకార బ్యాంకు లిమిటెడ్ తెలంగాణా పై భారతీయ రిజర్వు బ్యాంకు వారిచే ఆర్థిక జరిమానా విధింపు

పట్టణ సహకార బ్యాంకులలో " ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరు- లక్ష్యములు, వర్గీకరణ పై జారీ చేసిన కొన్ని ఆదేశాలను పాటించనందుకు, ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరు లో ఏర్పడిన కొరత వలన, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల(ఎమ్ ఎస్ ఇ ) రీఫైనాన్స్ నిధికి ఆర్థిక సహకారమును అందించే విషయమై భారతీయ రిజర్వు బ్యాంకు జారీ చేసిన నిర్దేశిత ఆదేశాలను పాటించనందులకు గాను ది కరీంనగర్ పట్టణ సహకార బ్యాంకు లిమిటెడ్ తెలంగాణా పై భారతీయ రిజర్వు బ్యాంకు తమ ఉత్తర్వు తేది 18 మార్చి, 2025 ద్వారా రు. 3.10 లక్షల (అక్షరాల మూడు లక్షల పది వేల రూపాయలు మాత్రమే) ఆర్థిక జరిమానా విధించడమైనది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949 లోని సెక్షన్ 47 ఎ(1) (సి) మరియు సెక్షన్ 46(4)(i) మరియు సెక్షన్ 56 ల ద్వారా తమకు సంక్రమించిన అధికారాలకు లోబడి రిజర్వు బ్యాంకు ఈ జరిమానా ను విధించడమైనది.

2022 -23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రాధాన్యతా రంగాలకు రుణాల విడుదలలో ఏర్పడిన కొరత ని అధిగమించడానికి, చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు (సిడ్బి) చే నిర్వహింప బడే సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల(ఎమ్ ఎస్ ఇ ) రీఫైనాన్స్ నిధి కి కొంత సొమ్మును డిపాజిట్ చేయ వలసినదిగా ఈ బ్యాంకుకి ప్రత్యేక ఆదేశాలను జారీ చేయడము జరిగినది. అలా జమ చేయనందులకు, వేరొక హెచ్చరిక లేఖ ద్వారా కోరినా, అట్టి నిధిని ఈ బ్యాంకు జమ చేయలేదు. పైన జరిగిన ఆదేశాల ఉల్లంఘన, సంబంధిత ఉత్తర ప్రత్యుత్తరములను పరిగణనలోకి తీసుకుని, బారతీయ రిజర్వు బ్యాంకు జారీ చేసిన ఆదేశాలను పాటించ నందుకు గాను ఈ బ్యాంకు పై ఆర్థిక జరిమానా ఎందుకు విధించ కూడదో వివరణ కోరుతూ నోటీసు జారీ చేయడమైనది. ఈ బ్యాంకు సమర్పించిన వివరణ పరిశీలించిన మీదట, వ్యక్తిగత మౌఖిక విచారణ లో వాదన విన్నమీదట,రిజర్వు బ్యాంకు వారు సూచించిన చట్టబద్ధమైన ఆదేశాల ఉల్లంఘన జరిగిందని నిర్ధారించుకుని ఈ బ్యాంకు పై ఆర్థిక పరమైన జరిమానాను విధించడమైనది.

2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రాధాన్యతా రంగాలకు రుణాల విడుదలలో ఏర్పడిన కొరత ని అధిగమించడానికి, చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు (సిడ్బి) చే నిర్వహింప బడే సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల(ఎమ్ ఎస్ ఇ) రీఫైనాన్స్ నిధి కి కొంత సొమ్మును డిపాజిట్ చేయ వలసినదిగా ఈ బ్యాంకు కి ప్రత్యేక ఆదేశాలను జారీ చేయడము జరిగినది. అట్టి నిధిని ఈ బ్యాంకు జమ చేయలేదు.

చట్టబద్ధముగా పాటించవలసిన ఆదేశాలను పాటించకపోవడము అనే లోపము వలన ఈ చర్య తీసుకోవడము జరిగింది కాని, సదరుబ్యాంకు తమఖాతాదారులతో చేసుకున్న ఒప్పందాలు లేదా లావాదేవీల ప్రామాణికతలకు సంబంధించినది కాదు. ముందు ముందు ఈ బ్యాంకు పై, భారతీయ రిజర్వు బ్యాంకు తీసుకోదలచిన చర్యలకు ఈ ఆర్థిక జరిమానా అడ్డంకి కాబోదు

**(పునీత్ పంచోళీ)**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రిక ప్రకటన 2024-2025/2426**